నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 12 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# గుంటూరు పల్నాడు



# గల్లీకో బెల్ట్!

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** .దుగ్గిరాల మండల గ్రామాలలో గ్రామ గ్రామాన మద్యం బెల్ట్ దుకాణాలు వెలిసి విచ్చలవిడిగా వాహనాలలో మద్యను సరఫరా చేస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు నీళ్లు వదలడంతో బెల్ట్ దుకాణాలను హద్దులు మరిచి ,సమయపాలన లేకుండా రోడ్డుపైనే అమ్మకాలు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు కనుచూపుమేరలో కనపడటం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామ గ్రామాన విచ్చలవిడిగా అమ్మకాలు



- **నిబంధనలకు నీళ్లు - బెల్ట్ షాపులకు కాళ్లు**
- **దుగ్గిరాలలో జోరుగా బెల్ట్ షాపులు**
- **మౌనం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు**
- **విచ్చలవిడిగా వాహనాల్లో మద్యం సరఫరా**

చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు అటువైపుకు రాకపోవడంలో మర్మమేమిటని. ప్రశ్నిస్తున్నారు .సాక్షాత్తు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండలంలోని బెల్ట్ షాపుల పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చననే. భావనను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు .మద్యం నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మకాలు కొనసాగిస్తుంటే ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకవడంలో ఆంతర్యమేమిటని అంటున్నారు. బెల్ట్ షాపుల వలన కూలినాలి. చేసుకునే ప్రజల జీవితాలు రోడ్డున పడుతున్నాయని, పేదల బ్రతుకుల కాపురాలను దృష్టిలో ఉంచుకొని ఎక్సైజ్ అధికారులు, లెక్కకు మించి గ్రామ గ్రామాన ఉన్న బెల్ట్ షాపులను కట్టడి చేయాలని, అనునిత్యం పర్యవేక్షించాలంటూ ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు.

# ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన పూర్తి

## 30 ఎమ్మెల్సీ నామినేషన్లు సక్రమమే - 10 నామినేషన్లు తిరస్కారం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణా – గుంటూరు పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలనా కార్యక్రమం మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ నామినేషన్ల పరిశీలనా కార్యక్రమం అభ్యర్డుల సమక్షంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు వి. కరుణ , రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ **మిగతా 3వ పేజీలో**

# జేఈఈ మెయిన్స్‌లో శ్రీ చైతన్య ప్రభంజనం



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో గుంటూరు శ్రీ చైతన్య విద్యా సంస్థలో నంబూరు హేమంత్ అభిరామ్ 99.98 పర్సంటైల్ (అప్లికేషన్ నెంబర్ 250310499764), మహ్మద్ తనీష్ అయ్యాన్ 99.83 పర్సంటైల్ (అప్లికేషన్ నెంబర్.250310508092), బెల్లం రుద్ర తేజ 99.81 ఏర్సంటైల్ (అప్లికేషన్ నెంబర్ 250310509103), యుద్ధ ప్రరణ 99.62 పర్సంటైల్ (అప్లికేషన్ నెంబర్ 250310104404), ఎల్.స్వరూప్ 99.48 పర్సంటైల్ (అప్లికేషన్ నెంబర్ 250310212114), నల్లపాటి శ్రీ కృష్ణ చైతన్య 99.25 పర్సంటైల్ (అప్లికేషన్ నెంబర్ .250310153214) తో పాటు 99 ఏర్పంటైల్ పైన 32 మంది. 98 పర్సంటైల్ పైన్ 55 మంది. 97 పర్సంటైల్ పైన 91 మంది, 95 పర్సంటైల్ పైన 105 మంది, 90 పర్సంటైల్ పైన 249 మంది కి పైగా విద్యార్థులు అర్హత సాధించినారు. ఈ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఎగ్జిక్యూటివ్ ఎజియం ఈ దుర్గాప్రసాద్, డీన్ సురేష్, ప్రిన్సిపాల్ బాల సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు అభినందించారు.

# దేశానికే దిక్సూచిగా నిలుస్తున్న శాస్త్ర సాంకేతికాంధ్ర

## ఇండియాలో వాట్సప్ పాలన ప్రారంభించిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్
## సీఎం కలల రూపమే వాట్సాప్ గవర్నెన్స్ - టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా విజ్ఞానాధారిత ఆర్థికవ్యవస్థ నెలకొల్పాలన్న సీఎం చంద్రబాబునాయుడు ఆశయాన్ని ఐటీ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్నారని, ప్రతి పౌరుడు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విలువైన కాలాన్ని సద్వినియోగం చేసుకొనే విధంగా కూటమి ప్రభుత్వం మెరుగైన పౌర సేవలు అందించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం అభినందనీయమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. "కాలు కదపకుండా, కాలయాపన లేకుండా, కాగితం అక్కర లేకుండా, కార్యాలయాలు, అధికారుల చుట్టూ, కాళ్లరిగేలా తిరిగే అవసరం లేకుండా... సేవలు అందించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. అంతా ఆన్లైన్, టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడంలో దేశంలోనే ముందుండే సీఎం చంద్రబాబునాయుడు కలల రూపమే వాట్సాప్ గవర్నెన్స్. దానిని నేడు ప్రతి ఒక్కరి సామాన్యుడి చేతిలో వున్నమొబైల్ ఫోన్ నే పాశుపతాస్త్రంగా మార్చారు ఐటీ మంత్రి లోకేష్. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సప్ గవర్నెన్సుతో ప్రజలకు అందించే పౌరసేవల స్వరూపమే మారిపోయింది. సుపరిపాలన, అరమరికలు లేని పారదర్శకమైన జవాబుదారిపాలనను హక్కుగా పొందేందుకు ప్రజలు కూడా ఎదురు చూస్తున్న ప్రస్తుత తరుణంలో వారి ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేయాలని మంత్రి లోకేష్ నిర్ణయించడం అభినందనీయం. ఇండియాలో వాట్సప్ పాలన ప్రారంభించిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నిలవడం గర్వించదగ్గ విషయం. వాట్సప్ ద్వారా దాదాపు 500లకు పైగా సేవలను తెలుగు ప్రజలకు అందించే ఈ విశిష్ట పథకం తెలుగు ప్రజల అరచేతిలో ప్రత్యక్షం అయింది. ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ రంగాలలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో దృఢమైన కార్యాచరణతో ఐటీ రంగం అభివృద్ధికి ఐటీ మంత్రిగా నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారు. శాస్త్ర సాంకేతికాంధ్రని దేశానికి దిక్సుచి చెయ్యాలన్నచంద్రబాబు స్వప్నాన్ని సాకారం చెయ్యడానికి లోకేష్ శ్రమిస్తున్నారు. కుల, ఆదాయ, నివాస, ధృవీకరణ వంటి అనేక ధ్రువ పత్రాల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న అవస్థలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత పరిస్తితుల్లో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానంతో సత్వర సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకే ప్రభుత్వ విభాగాల ద్వారా ప్రజలకు అవసరమైన వివిధ రకాల సేవలు పక్కాగా అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఏది ఏమైనా ఇంతటి బృహత్తర పథకం కసరత్తును స్వల్ప వ్యవధిలో మొదలు పెట్టడం ఐటీ మంత్రిగా లోకేష్‌కే సాధ్యమయింది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ప్రజలకు సులభతరంగా వివిధ రకాల సత్వర సేవలు పక్కాగా అందించాలన్నదే సీఎం చంద్రబాబు దృక్పథం. అందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషికి అభినందనీయం. నేడు చేతిలో స్మార్ట్ ఫోన్ లేని దయనందిన కార్యకలాపాలను ఊహించే పరిస్థితి లేదు. కాబట్టి ప్రజలు కూడా బాధ్యతగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అవగాహన పెంచుకుంటూ వాట్సప్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి." అని మోహనకృష్ణ కోరారు.

## వినుకొండ, బొల్లాపల్లి, ఈపూరులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**విజిలెన్స్ అధికారుల రాకతో మూతపడ్డ పలు ఎరువుల దుకాణాలు**





**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి, ఈపూరు మండలాల్లో సోమవారం విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు... బొల్లాపల్లి మండల కేంద్రంతో పాటు, అయ్యన్నపాలేం, గరికపాడు గ్రామాల్లో రేషన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి బొల్లాపల్లి, అయ్యన్నపాలేం గ్రామాల్లోని షాపుల్లో వ్యత్యాసాలు ఉండడంతో 6 ఏ కేసులు నమోదు చేశారు. ఈపూరు మండలం గోపువారిపాలేం లో రేషన్ షాపులో తనిఖీలు నిర్వహించి వ్యత్యాసం గమనించి 6 ఏ కేసు నమోదు చేశారు. అనంతరం వినుకొండ పట్టణంలోని పలు ఎరువులు దుకాణాల్లో, గొడౌన్ లలో తనిఖీలు నిర్వహించారు. ఒక దుకాణం లో ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేసినట్లు సమాచారం. ఎరువుల షాపుల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు మొదలు కావడంతో, పలు ఎరువుల దుకాణాలు మూతపడ్డాయి. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు శివాజీ, చంద్రశేఖర్, ఆదినారాయణ, సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా డిఆర్డిఏ పిడిగా హీరాలాల్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇంఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కె.హీరాలాల్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం జిల్లా నీటి యాజమాన్య సంస్థ లో ఫైనాన్స్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తు న్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇంఛార్జి పథక సంచాలకులుగా బదిలీ అయ్యారు. ఇక్కడ ఇలా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిగా ఉన్న బాలు నాయక్‌పై అవినీతి ఆరోపణలు రావటంతో జిల్లా కలెక్టర్ ఆయన విధుల నుండి సరెండర్ చేశారు.

# రైతులు తక్షణమే విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు వెల్లడి**







**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** భూమి ఉన్న ప్రతి యజమాని తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం చేబ్రోలు మండలం పాత రెడ్డిపాలెం గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ఆయన ముఖ్యదిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసా నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పలు రకాల రాయితీలకు రైతు విశిష్ట సంఖ్య ఎంతో అవసరమని చెప్పారు. రాయితీ, పెట్టుబడులు, ఎరువుల రాయితీ, అన్నదాత సుఖీభవ వంటి పథకాలకు ఈ సంఖ్య ఎంతో అవసరం అని రైతులు గుర్తుంచుకోవాలని చెప్పారు. పంటల భీమా, పంట మద్దతు ధర పొందాలన్నా అవసరమే అని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు ఫిబ్రవరి 28వ తేదీలోగా మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి ప్రతి రైతు విశిష్ట సంఖ్యను పొందాలని ఆయన సూచించారు. డి ఆర్ సి డి డి ఏ సునీత మాట్లాడుతూ పొలాల్లో వేసుకోవాల్సిన పచ్చిరొట్ట, మట్టి నమూనాల గురించి వివరించారు. ప్రతి ఒక్క రైతు తమ పొలంలోని మట్టిని భూసార పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న మినుము, పెసర, మొక్కజొన్న, జొన్న, ఒంటి పంటల్లో ఆచరించాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు సునీత వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ రైతులందరూ త్వరితగతిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి మణికంఠ, విఏఏలు, ఆదర్శ, అభ్యుదయ రైతులు, గ్రామంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల 51వ వర్ధంతి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఘంటసాల వెంకటేశ్వరరావు 51వ వర్ధంతి పిడుగురాళ్ల పట్టణంలో రాగుసుధా కళా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాగ సుధా కళాపరిషత్ ఆఫీసు నుండి ఘంటసాల విగ్రహం వరకు రాగ సుధా కళాపరిషత్తు బృందం గానామృతంతో ఘంటసాల విగ్రహం వరకు కొనసాగారు. ఘంటసాల విగ్రహం కు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాయకుడు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో మధురమైన గీతాలు పాడి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మధుర గాయకుడు ఘంటసాల అన్నారు. ఆ మహనీయుని గురించి కొన్ని విషయాలను అభిమానులు తెలుసుకుంటారని నా ఆశ అన్నారు. ఘంటసాల వారికి వారి తండ్రి మొదటి సంగీత ఉపాధ్యాయుడు. ఘంటసాల పాటలు పాడటంతో పాటు నిత్యం కూడా చేసేవారు. అలా పాటలు పాడుతూ నృత్యాన్ని అభినయించే ఘంటసాలను అందరూ బాల భరతుడు అని పిలిచేవారు. సంగీతం తప్ప వేరే ప్రపంచం తెలియదు ఘంటసాలకు. కుటుంబ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించలేకపోయారు. దురదృష్టవచాతు ఘంటసాల 11వ యాట తండ్రి సూరయ్య మరణించారు. ఘంటసాల కు సంగీతం అంటే ప్రాణం ఈ పరిస్థితుల్లో సంగీతాన్ని నేర్చుకోవటానికి ఆయనకు అవకాశాలు దొరకలేదు. ఒకానొక సందర్భంలో ఘంటసాల సంగీత కచేరి చేస్తున్న సమయంలో కొద్దిమంది ఆయన సంగీత పరిజ్ఞానాన్ని హేళన చేశారు. ఆహేళనను ఘంటసాల సవాల్ గా స్వీకరించి, జొన్నలగడ్డ సాంబశివరావు, ఎన్ విజయలక్ష్మి గుంటూరు, పోలేపల్లి ఏడుకొండలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాగ సుధా కళాపరిషత్ వ్యవస్థాపకులు ఆడెపు విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు తోనుగుంట్ల శ్రీనివాసరావు, ఉప కోశాధికారి హాయ్ దప్పు కిరీటి బాబు, గౌరవ సలహాదారులు చిట్టిప్రోలు కోటేశ్వరరావు, కుంచాల సాంబయ్య, కార్యవర్గ సభ్యులు కొరపండి ఆందోని రాజు, జామి సుకుమార్ గోంట్ల శ్రీనివాసరావు, గౌరవ అతిథి గుడివాడ కుటుంబరావు, కొత్త రాధా, ఆత్మకూరు లక్ష్మీనరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణరావు విజయం చారిత్రక అవసరం







- పి.డి.ఎఫ్. అభ్యర్థిగా కె.ఎస్.నామినేషన్ దాఖలు
- ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గుంటూరులో భారీ ర్యాలీ

**గుంటూరు మేజర్ న్యూస్ :** కృష్ణ ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27వ తేదీన జరగనున్న శాసన మండలి ఎన్నికలకు పిడిఎఫ్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్సీ కె.ఎస్ .లక్ష్మణరావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ ఆధ్యాపక, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్,కార్మిక, కర్షక మహిళా ప్రజా సంఘాల ప్రతినిధులు భారీ ర్యాలీగా తరలివచ్చి కె . ఎస్.లక్ష్మణరావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నామినేషన్ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో జరిగిన సభకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజా సమస్యలపై మండలిలో పోరాడే పిడిఎఫ్ అభ్యర్థి కె. ఎస్.లక్ష్మణరావు విజయం చారిత్రక అవసరం అన్నారు. శాసనమండలిలో పిడిఎఫ్ పక్షం మాజీ నాయకులు విటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత 14 ఏళ్ల కాలంలో 18 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పనిచేశారని ఎక్కడ ఎవరిపైనా ఎటువంటి అవినీతి ఆరోపణలు రాలేదన్నారు. నిజాయితీగా ప్రజల తరపున పోరాటం చేయడమే తప్ప మరో అంశం తమ దృష్టిలో ఉండదన్నారు. 2007 నుంచి ఇప్పటివరకు ఎంతోమంది ముఖ్యమంత్రులు పనిచేశారని ప్రజలకు మేలు చేస్తే అభినందించామని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే మండలిలో నిలదీశామని చెప్పారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మండలిలో ఉండబట్టే గత ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు రాజదానుల బిల్లును ఓడించామన్నారు. ఏ పార్టీ వారిని ఎంత ప్రలోభ పరిచినా పిడిఎఫ్ ఎమ్మెల్సీలను తాకలేరన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం విద్య బిల్లును కూడా తాము వ్యతిరేకించడం వలన వీగిపోయిందన్నారు. ప్రజా జీవితంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చూపిన ప్రమాణాలు ఎవరూ చూపలేరన్నారు. ఇది ఇతరులకు సాధ్యం కాదన్నారు. నిజాయితీగా పని చేస్తున్నామని అందువల్ల పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎవరైనా తలెత్తుకొని ధీమాగా ఉండగలరని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల మనుగడ మరింత దిగజారిందన్నారు. 15వేల ప్రభుత్వ పాఠశాల రద్దు కాబోతున్నాయన్నారు. ఉంటే ఆదర్శ పాఠశాలల ఉండాలి లేదా సింగిల్ టీచర్ల తో అనాథ పాఠశాలలే ఉంటాయన్నారు. ప్రభుత్వ తీరు అలా ఉందన్నారు. గత ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రావడానికి మూడేళ్లు పడితే కూటమి ప్రభుత్వంపై ఎనిమిది నెలలకే వ్యతిరేకత వచ్చిందన్నారు. రాష్ట్రం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఈ సమయంలో మండలో లక్ష్మణ్ రావు లాంటి నిజాయితీపరుడైన ఎమ్మెల్సీ అవసరం అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లక్ష్మణరావు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారన్నారు. వర్గ సంఘాలు, ప్రజాసంఘాల బలంతో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గెలుస్తున్నారని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం ఉన్నా లేకున్నా ప్రజల తరఫున పోరాడటానికి నైతిక విలువలు కట్టుబడి పని చేసే లక్ష్మణరావు లాంటి వ్యక్తులు అవసరం అన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పనిచేస్తున్నారని తెలిపారు. అధికార, ప్రతిపక్ష పార్టీల మాదిరిగా అవకాశవాద బూర్జువా రాజకీయాలు చేయబోమన్నారు. ఎమ్మెల్సీ బి. గోపి మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి వారు శాసనసభకు వెళ్లడం లేదని, అధికార పక్షం ఏకపక్షంగా తీర్మానాలు చేసుకుంటుందని, ఇలాంటి సమయంలో ప్రజల కోసం మాట్లాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీల గెలుపు ఎంతో అవసరం అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని, వైసీపీపై కోపంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, కానీ కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ దశలో ప్రజల తరఫున మాట్లాడటానికి లక్ష్మణ్ రావు లాంటి ఎమ్మెల్సీలు మండలి లో అవసరం అన్నారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ గతంలో 100 రోజులకు పైగా జరిగే శాసనసభ సమావేశాలు ఇప్పుడు 20 రోజులు కూడా జరగడం లేదన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రధాన ప్రతిపక్షమే రావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రూ.14 లక్షల కోట్ల అప్పు ఉంటే కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల్లో రూ.లక్ష కోట్లు అప్పు చేసిందన్నారు. శాసనమండలిలో ప్రజా సమస్యలపై మాట్లాడే లక్ష్మణ్ రావు అంటే నేతలు అవసరం అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో తనకు ఊహించని ఆదరణ ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాతలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా మండలిలో కొన్ని స్థానాలు కేటాయిస్తే వీటిల్లోకి రాజకీయ పార్టీలు పోటీ చేయటం వల్ల ప్రజలకు మేలు జరగదన్నారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కె. రాములు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ. చిస్టి, ఐలూ రాష్ట్ర నాయకులు నర్రా శ్రీనివాసరావు, రమేష్, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, నాగయ్య,వివిధ ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావమ్మ, ధనలక్ష్మి, కుమార్, స్వాతీ,,యూటీఎఫ్ నాయకులు తదితరులు ప్రసంగించారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ - ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ - బెంగళూరులోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెంగళూరులోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుమతి సహగల్‌తో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీతో దేశంలోని మొత్తం అకడమిక్ ఇనిస్టిట్యూట్‌లలో "గ్రీన్ యోధ" మీద అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మొట్టమొదటి యూనివర్సిటీ తమదేనని పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందం వలన ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ తమ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు ఆటోమేషన్ సెంటర్, స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా ష్నైడర్ ఎలక్ట్రిక్ మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీలు సంయుక్తంగా కలిసి 2030 నాటికి 2005 ప్రామాణిక స్థాయి కంటే 33-35% ఉద్గారాలను తగ్గించే విధంగా లక్ష్యాలను నియమించుకున్నామన్నారు. అదే విధంగా ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ ఉద్యోగులకు తమ యూనివర్సిటీలో ఎంటెక్, ఎంబీఏ (రీసెర్చ్) ప్రోగ్రామ్స్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను అందజేస్తామని తెలియజేసారు. ముఖ్యంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరిచే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు - ప్లేస్‌మెంట్ అవకాశాలు లభిస్తాయన్నారు. ష్నైడర్ ఎలెక్ట్రిక్‌లో విద్యార్థులకు ఆన్-జాబ్ ట్రైనింగ్ ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగ్గట్టు స్పెషలైజ్డ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయన్నారు. సస్టైనబుల్ ఎనర్జీ, ఆటోమేషన్, ఐఓటీ - పవర్ మేనేజ్మెంట్ వంటి టెక్నాలజీలపై నిపుణులచే శిక్షణ అందిస్తామన్నారు. పరిశ్రమ - అకడ మియా కలిసికట్టుగా రీసెర్చ్ ప్రాజెక్టులు చేపట్టే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు ష్నైడర్ ఎలెక్ట్రిక్ సపోర్ట్‌తో ప్రాక్టికల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ చేయగలుగుతారని వెల్లడించారు. యూనివర్సిటీలో ష్నైడర్ ఎలెక్ట్రిక్ సపోర్ట్‌తో ల్యాబ్‌లు ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉందన్నారు. విద్యార్థులకు స్టార్టప్ - ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటులో సహాయపడే అవకాశం ఉందని వెల్లడించారు. అధ్యాపకులకు పరిశ్రమకు సంబంధించిన నూతన ట్రెండ్స్ - టెక్నాలజీపై శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. అకడమిక్ కరికులం పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అప్‌డేట్ చేసుకోవచ్చునని తెలియజేసారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు తగ్గట్టు స్మార్ట్ గ్రిడ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, ఆటోమేషన్ వంటి టెక్నాలజీలలో నైపుణ్యం పెంపొందించుకుని ఉద్యోగావకాశాలు మెరుగుపర్చుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని శ్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుమతి సహగల్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో న్యూఢిల్లీలోని శ్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్లు పవన్ అన్నవరం, చైతన్య వీఎన్ఎస్, జనరల్ మేనేజర్ రమేష్ ధావల, డెప్యూటీ జనరల్ మేనేజర్ జీ.కరుణ, మేనేజర్ ఎం.మనీందర్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలపాటి.. అభివృద్ధిలో ఘనాపాటి - ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజాను గెలిపిద్దాం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నవ్యాంధ్రను అభివృద్ధి పథాన తీసుకెళుతున్న కూటమి ప్రభుత్వం బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా, రాష్ట్ర పురోభివృద్ధికి సహకరించిన వారవుతామని గుంటూరు తూర్పు ఎమ్మెల్చే మొహమ్మద్ నసీర అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజాను గెలిపించాలని కోరుతూ మంగళవారం గుంటూరులోని శ్రీ చైతన్య కాలేజీలో టీచర్లతో ఎమ్మెల్యే నసీర్ సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి ఒక్కరూ విజనరీ చంద్రబాబు నాయుడు ఆలోచనలకు మద్దతు పలకాలని, ఆలపాటి వంటి ఘనాపాటికి అండగా నిలవాలని కోరారు. గత ప్రభుత్వం డీఎస్సీ పేరిట నిరుద్యోగులకు మొండిచేయి చూపిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 6,800 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో సరికొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందించారని తెలిపారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. యువ నాయకులు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా విద్యా రంగంలో మార్పులకు శ్రీకారం చుట్టారని చెప్పారు. గత ప్రభుత్వంలో టీచర్లకు కనీసం జీతాలు కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. బాత్ రూముల ఫొటోలు అప్ లోడ్ చేయాలని, అడ్డదిడ్డమైన యాప్‌లలో వివరాలు నమోదు చేయాలని ఇలా అనేక రకాలుగా టీచర్లను వేధించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీచర్లకు విద్యా బోధనకు అనువైన పరిస్థితులు కల్పించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన మాజీ మంత్రి ఆలపాటి రాజా గెలుపు ద్వారా ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలను శాసనమం డలిలో వినిపించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీ చైతన్య కళాశాల ఏజీఎం దుర్గాప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిశీలకులు గంజాం రాఘవేంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్ పోతుల సమత, హఫీజ్, కొనకళ్ళ సత్యం, ఉసిల్ల సాయి, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# వేరు వేరు చోరీ కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్



- రూ. 16లక్షల విలువైన బంగారం, ద్విచక్ర వాహనం స్వాధీనం
- వివరాలను వెల్లడించిన నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీకృష్ణ

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** జల్సాలకు అలవాటు పడి గత కొంతకాలంగా నివాస గృహాల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను తాడేపల్లి పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.16లక్షల విలువైన బంగారం, ద్విచక్ర వాహనం,సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు. తాడేపల్లి కెఎల్ రావు కాలనీకి చెందిన చల్లా నాగరాజు అలియాస్ పొట్టి, బోర దుర్గారావు లు జల్సాలకు అలవాటు పడి గత కొంతకాలంగా నివాస గృహాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. ఈనేపథ్యంలో గత నెల రోజుల క్రితం ఉండవల్లి సెంటర్ కు చెందిన శిల్ప అనే ఉపాధ్యాయురాలు సంక్రాంతి పండుగ సందర్భంగా కైకలూరులోని బంధువుల ఇంటికి వెళ్లారు. రెండు రోజుల అనంతరం తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో చోరీ జరిగిందని భావించి తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల మూడవ తేదీన బ్యాంకు ఉద్యోగి మల్లిఖార్జునరావు నివాసంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి చోరీకిపాల్పడగా తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా దొంగతనాలు అరికట్టా లని, చోరీ సొత్తు రికవరీ చేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ పర్యవేక్షణలో తాడేపల్లి సిఐ బి కళ్యాణ్ రాజు, ఎస్ఐలు జె. శ్రీనివాసరావు, షేక్ ఖాజావలి తమ సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తాడేపల్లి పరిసర ప్రాంతాల్లోని నివాస గృహాల్లో చోరీలకు పాల్పడుతున్న తాడేపల్లి కెఎల్ రావు కాలనీకి చెందిన చల్లా నాగరాజు అలియాస్ పొట్టి, బోర దుర్గారావు అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.16లక్షల విలువైన బంగారం, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.

## మద్యం దుకాణాల లాటరీ వాయిదా..

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** గీత కులాల మద్యం దుకాణాల కేటాయింపు లాటరీ ప్రక్రియ వాయిదా పడినట్లు పల్నాడు జిల్లా ఎక్సైజ్ అధికారి మణికంఠ తెలిపారు. జిల్లాలో 13 మద్యం షాపులకు లైసెన్సుల జారీకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోమవారం జరగవలసిన లాటరీ ప్రక్రియ నిర్వధికంగా వాయిదా పడినట్లు పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో 13 దుకాణాలకు 199 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు.

## ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టడం జరిగింది. ఈ నామినేషన్ల పరిశీలనలో 30 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు పది మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. వ్యాలిడ్ నామినేటెడ్ క్యాండిడేట్స్ జాబితా కూడా ప్రకటించారు. నామినేషన్ల పరిశీలనా కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ షేక్. ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, కలక్టరేట్ ఎన్నికల విభాగ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో పండిట్ దీనదయాళ్ వర్ధంతి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** గొప్ప భారతీయ తత్వవేత్త, ఆర్థికవేత్త, చరిత్రకారుడు, పాత్రికేయుడు, సామాజికవేత్త, రాజకీయ శాస్త్రవేత్త, భారతీయ జనసంఘ్ పార్టీ పూర్వ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతమైన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయను ప్రవేశించిన పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని పరిష్కరించుకొని పిడుగురాళ్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కేతావత్తు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. దీనికి పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఏలూరు శశి కుమార్, గురజాల విన్నర్ వడ్లమూడి వెంకయ్య చౌదరి, ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు నరసింహమూర్తి, పిడుగురాళ్ల టౌన్ యువజన నాయకుడు మణికంఠ, హేమంత్, సూరేపల్లి అంజమ్మ, కిసన్, అధికార ప్రతినిధి ఆదినారాయణ మొదలగువారు సమక్షంలో దీనదయాల్ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు.

## బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, కాంద్రు వారి వీధి, డోర్.నెం. 8-98- ఎ1రు కాపురస్థురాలు దామర్ల వెంకటరమణ W/o దామర్ల తిరుపతిరావు (ఆధార్.నెం.4100 4774 8588) గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని పడవల రాజశేఖర్ గారి భార్య పడవల ప్రభావతి గారి నుండి కొనుగోలు చేసి విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు, సదరు పడవల ప్రభావతి గారు దామర్ల శ్రీనివాసరావు వగైరాల వలన క్రయంపొంది ది.18.11.2009వ తేదీన ద. నెం. 5835/2009రుగా రిజిస్ట్రేషన్ పొందియున్నారు, ఈ దస్తావేజునకు రెండు వీలునామా లింకు దస్తావేజులు నెం. 81/1989, నెం. 148/2006ర్లు అయివున్నది, సదరు వీలునామా అంశముల ప్రకారం దామర్ల శ్రీనివాసరావుఎ గారి తల్లిదండ్రుల అనంతరం దామర్ల శ్రీనివాసరావుకు సంక్రమించి వున్నది. కాని వారి తల్లిదండ్రుల డెత్ సర్టిఫికేట్లు తీసుకొనియుండలేదు, సదరు ఆస్థిని దామర్ల శ్రీనివాసరావు వగైరాలు మాత్రమే పూర్తి హక్కుదారులనియు వేరే హక్కుదారులు లేరనియు తెలియజేసియున్నారు, తదుపరి దామర్ల శ్రీనివాసరావు వగైరాలు పడవల ప్రభావతి గారికి విక్రయం చేసియున్నారు. షెడ్యూలు ఆస్థి పడవల రాజశేఖర్ గారి భార్య పడవల ప్రభావతి గారి సంపూర్ణ, స్వాధీన హక్కుభుక్తములలో ఉన్నవని సదరు ఆస్థి నిర్వివాద ఆస్థి అనియు నా క్లయింటును నమ్మించియున్నారు. నా క్లయింటు విక్రయ దస్తావేజు పొందబోవుచున్నారు మరియు సదరు విక్రయ దస్తావేజు ద్వారా ఏదైన నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థల నుండి గానీ, వ్యక్తుల నుండి గానీ ఋణమును పొందగోరుచున్నారు. సదరు ఆస్తి యొక్క విక్రయం పైన ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈ బహిరంగ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోగా నాకు లిఖితపూర్వకముగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింటును గాని సదరు ఋణదాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణ సంస్థలను గానీ, వ్యక్తులను గాని బైండు చేయజాలవు.

**షెడ్యూలు :** గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్.డి.యిలాకా, మంగళగిరి మునిసిపల్ ఏరియా, మంగళగిరి గ్రామం తాలూకు దస్తావేజు దాఖలా డి.నెం.235రులో చ.గ.110లు ఆస్తికి గాను మునిసిపల్ సర్వేయర్ ఎండార్స్మెంట్ దాఖలా సర్వే.నెం. 234, 235, 236-1రు దాఖలా మంగళగిరి మునిసిపల్ డోర్. నెం. 8-111రు గల చ.గ.108.22లు ఆస్థికి హద్దులు: తూర్పు: దామర్ల శ్రీనివాసరావు గారి ఆస్థి హద్దు అ.36.0లు, దక్షిణం: మునిసిపల్ రోడ్ హద్దు అ.25.2 3/4లు, పడమర: గోలి రాజేష్ గారి స్థలం హద్దు అ.41.0లు, ఉత్తరం: మునిసిపల్ గల్లీ బజారు హద్దు అ.25.2 3/4లు.

సెల్ నెంబర్ 9642052011

దామర్ల తిరుపతి రావు,

**డి. వంశీకృష్ణ,** అడ్వకేట్,
డోర్.నెం.5-500 బి 77 (1), ఆంజనేయ కాలనీ,
బైపాస్ సర్వీస్ రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా.

# వెయిట్ లిఫ్టర్ నీలం రాజును సన్మానించిన: ఎమ్మెల్యే



**మాచర్ల మేజర్ న్యూస్:-**

ఉత్తరాఖండ్లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో భాగంగా, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో.. మాచర్ల హనుమాన్ వ్యాయామశాల స్టూడెంట్ కోమెరా నీలం రాజు, ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా వెయిట్ లిఫ్టర్ నీలం రాజు, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శివకేశవ యాదవ్, ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో పల్నాడు ప్రాంత క్రీడాకారులకు అండగా ఉంటామని అన్నారు, మరిన్ని మెడల్స్ సాధించి మన పల్నాడు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత జూలకంటి అక్కిరెడ్డి, పులుసు రఘునాథరెడ్డి, హనుమాన్ జిమ్ కోచ్ ఆది విష్ణు యాదవ్, కోమెరా శ్రీనివాసరావు, అనంత రాములు, వెయిట్ లిఫ్టర్ మంజుల అశోక్, మల్లికార్జునరావు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ బొల్లాపల్లి, ఈపూరులో విజిలెన్స్ అధికారులు తనిఖీలు

**వినుకొండ మేజర్ న్యూస్**



బొల్లాపల్లి, ఈపూరు మండలాల్లో రేషన్ షాపుల్లో తనిఖీలు వినుకొండలో విజిలెన్స్ అధికారుల దాడులువిజిలెన్స్ అధికారుల రాకతో మూత పడ్డ పలు ఎరువుల దుకాణాలు వినుకొండ నియోజక వర్గంలోని బొల్లాపల్లి, ఈపూరు మండలాల్లో సోమవారం విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బొల్లాపల్లి మండల కేంద్రంతో పాటు, అయ్యన్నపాలేం, గరికపాడు గ్రామాల్లో రేషన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి బొల్లాపల్లి, అయ్యన్నపాలేం గ్రామాల్లోని షాపుల్లో వ్యత్యాసాలు ఉండడంతో 6 ఏ కేసులు నమోదు చేశారు. ఈపూరు మండలం గోపువారిపాలేం లో రేషన్ షాపులో తనిఖీలు నిర్వహించి వ్యత్యాసం గమనించి 6 ఏ కేసు నమోదు చేశారు. అనంతరం వినుకొండ పట్టణంలోని పలు ఎరువులు దుకాణాల్లో, గౌడౌన్ లలో తనిఖీలు నిర్వహించారు. ఒక దుకాణం లో ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేసినట్లు సమాచారం. ఎరువుల షాపుల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు మొదలు కావడంతో, పలు ఎరువుల దుకాణాలు మూతపడ్డాయి. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు శివాజీ, చంద్రశేఖర్, ఆదినారాయణ, సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్డిపాలెం - ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణ పనులు తక్షణం ప్రారంభించాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగర పరిధిలోని రెడ్డిపాలెం - ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణ పనులు ప్రజా సౌకర్యార్ధం తక్షణం ప్రారంభించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ తమ రోజువారీ పర్యటనలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్, రెడ్డిపాలెం, గోరంట్ల, హిమని నగర్, సరస్వతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను, రెడ్డిపాలెం రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభమైతే నగరంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవు తుందని, అందులో భాగంగా ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధి వేగంగా చేపట్టాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. రెడ్డిపాలెం రోడ్ చాలా కీలకమని, రోడ్ నిర్మాణ పనుల జాప్యంపై ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ ప్రస్తుతం ఉన్న కొలతలతోనే రోడ్ నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విస్తరణ పనులు పూర్తి అయిన అనంతరం బ్యాలెన్స్ రోడ్ నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రణాళిక అధికారులు ఆర్డీపి మేరకు విస్తరణ పనులకు మార్కింగ్ ఇచ్చి, తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ లో రోడ్, డ్రైన్ ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. హిమని నగర్, సరస్వతి నగర్ ల్లో పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని వాటికి బిల్లులు చెల్లింపు నిలిపివేస్తామని స్పష్టం చేశారు. నూతన రోడ్ నిర్మాణ పనులు తప్పనిసరిగా డ్రైన్ నిర్మాణం, డ్రైన్ టు డ్రైన్ జరిగేలా ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ రమేష్ బాబు, ఏసిపి మల్లిఖార్జున, ఆర్ఓ రవి కిరణ్ రెడ్డి, ఎస్ఎస్ ఆయుబ్ ఖాన్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 'శ్రీ' హాస్పిటల్ తో ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంవోయూ

**మంగళగిరి మేజర్ న్యూస్::**



గుంటూరు నగరంలో ఉన్న శమిష్టా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (శ్రీ) ఆస్పత్రి యాజమాన్యంతో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మంగళవారం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. బయోలాజికల్ రీసెర్చ్, వ్యాధి నిరోధక పరీక్షల నిర్వహాలు, క్లినికల్ ఫేజ్ థెరపీ, లేబరేటరీ సదుపాయాల కల్పన, వర్క్ షాప్ నిర్వహణ, పాటు అకాడమిక్ అండ్ రీసెర్చ్ కొలాబరేషన్ అభివృద్ధి వంటి అంశాలపై రెండు సంస్థల మధ్య సమగ్రమైన ఒప్పందం కుదరినట్లు శ్రీ హాస్పిటల్కు చెందిన ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తిలు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం వల్ల బయోలాజికల్ రీసెర్చ్ అభివృద్ధి జరుగుతుందని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీ హాస్పిటల్ నుంచి విచ్చేసిన డాక్టర్ సందీప్, డాక్టర్ రవితేజ, డాక్టర్ వరుణ్ డాక్టర్ రామకృష్ణ లతో పాటు వర్సిటీకి చెందిన డీన్ డాక్టర్ సీవీ టామి, ప్రొఫెసర్ రంజిత్ థాపా (రీసెర్చ్) డాక్టర్ జయశీలన్, డాక్టర్ అనిల్ కె సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పినాకిని ఎక్స్ ప్రెస్ ను గుంటూరు న్యూ రైల్వే స్టేషన్ మీదుగా రీడింగ్ చేయాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

అనేకమందికి ఉపయోగకరంగా గుంటూరు నుండి బాపట్ల చీరాల ఒంగోలు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పినాకిని ఎక్స్ప్రెస్ ను న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ మీదగా మళ్ళించాలని కేంద్ర గ్రామీణ టెలికమ్యూనికేషన్లో శాఖ సహాయ మంత్రి వర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ని గుంటూరు నగరంలోని ప్రముఖులు జంగాలపల్లి పార్థసారథి, దామచర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని కోటేశ్వరరావు, ముత్తినేని రాజేష్, శాఖమూరి రామ్మూర్తి, చేపూరి రాజశేఖర్, జంగాల పల్లి పవన్, బండారు ప్రసాద్ మాస్టారు తదితరులు కలసి విజయవాడ నుంచి బయలుదేరే పినాకిని - చెన్నై వెళ్లే ఎక్స్ప్రెస్ ను గుంటూరు న్యూ రైల్వే స్టేషన్ మీదుగా రీడింగ్ చేస్తే దాదాపు కొన్ని వేల మందికి గుంటూరు ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది అని అదేవిధంగా తెనాలి బాపట్ల, చీరాల కాలేజ్ లకు వెళ్లే విద్యార్థులకు మేలు జరుగుతుందని, గుంటూరు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ప్రజలకు అందరికీ కూడా మేలు కలుగుతుందని మంత్రికి విజ్ఞాపన పత్రం అందజేశారు.

# మైనాక వాహనంలో శ్రీ సువర్చల హనుమంతులు

**తెనాలి, మేజర్ న్యూస్**

స్థానిక షరాఫ్ బజార్లోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో నాలుగో రోజైన మంగళ వారం ఉదయం శ్రీ మైనాక వాహన సేవ, సాయంత్రం శ్రీ సువర్చల హనుమంతు కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో కనుల పండుగగా కొనసాగిన వాహన సేవలో భక్త విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో, వేదాంతం నాగ మారుతి బృందం వైఖానస ఆగమరీతిలో వైదిక క్రతువును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలను ఉద్దేశించి ఆలయ ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. నాలుగో రోజున మంగళ వారం విశేష పూజలు నిర్వహించి, నిత్య హోమము, వాహన సేవలు నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీ సువర్చల హనుమత్ కల్యాణోత్సవంలో నితిన్ శాండిల్య దంపతులు, మాజేటి వెంకటేష్ దంపతులు పాల్గొన్నారు. ఆలయాన్ని ప్రత్యేక అలంకరణతో విద్యుత్ దీపాలతో శోభాయమనంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఆర్ సురేష్, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు నితిన్ శాండిల్య, శ్రీ విఖన శ్రీనివాస ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, జంధ్యం రామారావు, మడుపల్లి చంద్రశేఖర్, సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ, సభ్యులు పాల్గొన్నారు.



### కూటమి ప్రభుత్వ నిర్ణయంతో బెంబేలెత్తుతున్న

## మండల గ్రామాల్లోని లబ్ధిదారులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారాధ్యంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో మండల గ్రామాల్లోని నిరుపేదలైన లబ్ధిదారుల.లో ఆందోళన మొదలైంది. గత వైసిపి ప్రభుత్వంలో నిరుపేదలకు అందించిన ఇళ్ల స్థలాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టడంతో లబ్ధిదారులలో అలజడి మొదలైంది. వైసిపి ప్రభుత్వంలో అర్హులకు కాదని అనర్హులు. ఇళ్ల పట్టాలు పొందారని ప్రభుత్వం పలుచోట్ల గుర్తించడంతో అనర్హులను గుర్తించే ప్రక్రియలో అధికారులు వేట మొదలెట్టినట్లు తెలుస్తుంది. అ నర్హులు అని తేలితే వారి ఇళ్ల పట్టాలను ప్రభుత్వం రద్దుచేయనుందని తెలియడంతో లబ్ధిదారుల గుండెలలో ఆందోళన మొదలైంది. వైసిపి పాలనలో అధికారులు అడ్డదారులు తొక్కడంతో, పాటు మధ్యవర్తుల మాటలకి విలువనిచ్చి అన్హరులకు ఇళ్ల పట్టాలు కట్టబెట్టారంటూ రెవెన్యూ కార్యాలయం ఎదుట పలుమార్లు, నిరసనలు ధర్నాలు చేసిన విషయం విధితమే. కానీ అర్హులను గుర్తించడంలో అధికారులు అడ్డదారులు తొక్కారం. టూ అప్పట్లో అర్హులు ఆందోళన చేశారు. ఇళ్ల పట్టాలు పొందేందుకు అర్హులు అయినప్పటికీ అనర్హులుగా గుర్తించి ఇళ్ల పట్టాలు పొందలే దని అనర్హులు, అర్హులుగా ఇళ్ల పట్టాలు పొంది ఆ స్థలాలను ఇతరులకు అమ్మేసిన సందర్భాలు కూడా దుగ్గిరాల మండలంలో పలుచోట్ల.వినవచ్చాయి. అదేవిధంగా ఇళ్ల పట్టాలు పొందిన వారు మరొకరి దగ్గర తాకట్టు పెట్టి, రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోలేని పరిస్థితుల నేపథ్యంలో ఇప్పుడు సర్కారు తీసుకున్న నిర్ణయంతో లబ్ధిదారులలో అలజడులు మొదలైనాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజమైన అర్హులను గుర్తిస్తారో లేదో వేచి చూడవలసింది.

## కూటమి ఆధ్వర్యంలోపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

మంగళగిరి మేజర్ న్యూస్: కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కూటమి నాయకులు మంగళగిరి పట్టణం, రూరల్ మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని ఎకో పార్క్‌లో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎకో పార్క్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూటమి నాయకులకు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కూటమి నాయకులు పార్కులో ఉన్న ఓటర్లను అభ్యర్థించగా అందరూ సానుకూలంగా స్పందించారు. అనంతరం 6వ వార్డు, ఇప్పటం రోడ్డులో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రాడ్యుయేట్ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. మంగళగిరి మండలం ఆత్మకూరులో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమని అన్నారు. s ఈ ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్



తోట పార్థసారథి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర కృష్ణబలిజ సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, సీనియర్ నాయకులు కొమ్మా లవ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా నవనీత కృష్ణారెడ్డి, పట్టణ బీజేపీ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు మంచా విజయమోహన్ రావు, ఉపాధ్యక్షులు పెద్దిరాజు, మండల కమిటీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి వెంకటరావు, నాయకులు పుట్లబత్తుని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ అంటే భయంతోనే జగన్ రానంటున్నాడు: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, ఎమ్మెల్యేలకు శిక్షణపై విప్‌లకు దిశానిర్దేశం చేసిన తప్పులకు ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తుందో అన్న భయంతోనే మాజీ సీఎం జగన్ అసెంబ్లీకి రానంటున్నాడని ఎద్దేవా చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అంతమాత్రం దానికి అతడిని, వైకాపా ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించింది ఎందుకని ప్రశ్నించారు. ప్రజాసమస్యలపై అసెంబ్లీలో మాట్లాడేందుకు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నది అన్న విషయం కూడా మరిచిపోయి, సభకు రానంటూ ప్రజాస్వామ్యం అంటే అతడికి ఉన్న చిన్న చూపుని చాటుకుంటున్నారన్నారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో విప్‌లు అందరితో అసెంబ్లీ సమావేశాల సన్నాహక సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు చీఫ్ విప్ జీవీ. ఈ నెల 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేల కోసం అవగాహన సదస్సు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సులకు ముందు రోజు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, తర్వాతి రోజు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరు కాబోతున్నారని వెల్లడించారు. అవగాహన సదస్సుల నిర్వహణతో పాటు సభా సంప్రదాయాలు పునరుద్ధరించేలా, సభా గౌరవ మర్యాలు పెంచేలా ఈసారి సమావేశాల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జగన్ తీరుని తీవ్రంగా తప్పుబట్టారు జీవీ. జగన్ అసెంబ్లీకి రాననడంపై స్పందిస్తూ అది ఎంత వరకు సమంజసం అని నిలదీశారు. గతంలో ఏ నాయకుడు ఇలా వ్యవహరించలేదన్నారు. జగన్ అడిగే ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాల్సింది ప్రజలని, సభ కాదన్నారు. అతడికి కనీసం ఆ ఇంగిత జ్ఞానం కూడా లేదన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలు చర్చిస్తే తప్పక సమాధానం ఇస్తామన్నారు. కానీ ప్రజా సమస్యలపై ఆసక్తి లేదు కాబట్టే జగన్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. సభకు రాకుండా ఎవరైనా ప్రజాసొమ్మును జీతాలుగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. సభానాయకుడు సీఎం చంద్రబాబు అసెంబ్లీకి ప్రతిసభ్యుడు రావాలని అనేకసార్లు చెప్పడం జరిగిందన్నారు. అందుకే హాజరు విషయంలో విప్‌లు అందరు కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించామన్నా రు. అసెంబ్లీని ప్రజాసమస్యలకు వేదికగా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తామన్నారు. జగన్ తీరు తో ప్రతిపక్షం పాత్ర కూడా తామే పోషిస్తున్నామని అధికార ఎమ్మెల్యే సమస్యలను లేవనెత్తు తారని, మంత్రులు కూడా పరిష్కారాలు చూపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అధికార, విపక్ష రెండు





బాధ్యతలు తమపైనే ఉన్నాయని వాటిని విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. కొత్తగా వచ్చిన సభ్యులకు సభ, సభా నియమాల పట్ల అవగాహన వచ్చేలా, ప్రజాసమస్యలను వివిధ రకాల ప్రశ్నల రూపంలో సభ్యులు ఎలా సభ ముందుకు తేవడంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు స్పీకర్, ముఖ్యమంత్రికి ధన్యావాదాలు తెలియజేశారు.

## పేరు గల పూడి ,ఈమని గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్.**

దుగ్గిరాల మండల పరిధిలోని పేరుగలపూడి, ఈమని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి పి. శిరీష ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం గురించి రైతులకు వివరించారు. మొక్కజొన్న పంటను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాయిల్ శాంపిల్స్ తీసి వాటి ఫలితాలను రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి. శిరీష, ఏఈఓ రమేష్ బాబు, వి ఏ ఏ,రైతులు పాల్గొన్నారు.



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# హెూరా హెూరీగా ఎడ్ల బల్ల ప్రదర్శన పోటీలు

- జూనియర్ విభాగంలో బాపట్ల జిల్లా ఫస్ట్

**మాచవరం, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా జాతీయ స్థాయి ఎడ్లబల్ల ప్రదర్శన పోటీలు హెూరా హెూరీగా కొనసాగుతున్నాయి.

## జూనియర్ విభాగంలో....

బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి శివకృష్ణ చౌదరి ఎడ్ల జత 36 56.6 అడుగుల దూరం లాగి మొదటి స్థానాన్ని 55 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన డి రోషన్ బాబు ఎడ్ల జత 36 47.1 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానాన్ని 40000 రూపాయలను కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన డి రోషన్ బాబు ఎడ్ల జత 33 74 అడుగుల దూరాన్ని లాగి తృతీయ స్థానాన్ని 30 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం నాగులుపాడు గ్రామానికి చెందిన ఆలా మోహన్ రావు పాడిబండ్ల శ్రీనివాసరావు ఎడ్ల జాత 32 4



1దూరాన్ని లాగి నాలుగో స్థానాన్ని 20 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా లింగాయపాలెం గ్రామానికి చెందిన బెల్లం సాంబశివరావు ఎడ్ల జత 32 07.2 అడుగుల ద్వారా ఐదో స్థానాన్ని 15 వేల రూపాయలు చేసుకున్నారు. కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం నాదెళ్ల వారి పాలెం గ్రామానికి చెందిన కాకర్ల సురేష్ బాబు ఎడ్ల జత 3009 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానాన్ని పదివేల రూపాయలు చేసుకున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పమిడిమర్రు గ్రామానికి చెందిన ఎర్ర సాని సుబ్బయ్య ఎడ్ల చేత 26 78 అడుగుల దూరంలో ఆగి ఏడు స్థానాన్ని ఎనిమిది వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. ఈ ఎడ్ల బల ప్రదర్శన పోటీలకు న్యాయ నిర్ణయతలగా పెనుమత్స రాధాకృష్ణ శ్రీనివాసరావు, లు వ్యవహరించారు.

# సెప్టిక్ ట్యాంక్, భూగర్భ డ్రైనేజి కార్మికులకు కేంద్రపథకాలు

- జీఎంసీలో 14 వరకు పేర్లు నమోదు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 12 నుండి 14వ తేదీలోపు నమస్తే పథకంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్, భూగర్భ డ్రైనేజి కార్మికులు తప్పనిసరిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందించడానికి వీలు కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని, వివరాలకు 9505378036 (ఎస్ఎస్ టీం) కు సంప్రదించవచ్చన్నారు. నిర్దేశిత అనుమతులు, పర్యవేక్షణ లేకుండా భూగర్భ డ్రైనేజీలోకి ప్రవేశించడానికి శిక్షణ లేని వ్యక్తులను నియమించడం చట్ట విరుద్ధమని, అటువంటి కార్మికులను నియమించుకున్న వ్యక్తి లేదా సంస్థపైన భారీ జరిమానా విధించబడునని స్పష్టం చేశారు. కావున ప్రతి సెప్టిక్ ట్యాంక్, భూగర్భ డ్రైనేజీ కార్మికులు తప్పనిసరిగా నమస్తే పథకంలో నమోదు చేయించుకుని ప్రభుత్వాలు అందించే పలు ప్రయోజనాలు పొందాలని కోరారు.

# వినుకొండ పట్టణంలో ఈద్గా అభివృద్ధికి చర్యలు : చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్**

ఈద్గాను అభివృద్ధి చేయాలని చీఫ్ విప్ జీవీకి ముస్లిం మత పెద్దల వినతి స్థానిక ముస్లిం మైనార్టీ ప్రతినిధుల వినతి మేరకు పట్టణంలో ఈద్గా అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన మేరకు పెండింగ్‌లో ఉన్న అంశాలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. వినుకొండ పట్టణంలో తిమ్మాయపాలెం రోడ్డులోని నమాజ్ కుంట వద్ద ఉన్న ఈద్గా అభివృద్ధికి సంబంధించి స్థానిక పట్టణ మతపెద్దలు, మర్కస్ మజిద్ ఏ అబూబకర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులను కలసి వినతిపత్రం అందించారు. పెరుగుతున్న జనాభాగా అనుగుణంగా ఈద్గా స్థలం సరిపోవడం లేదని, విస్తరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఆ పనులు ఇప్పటికే ప్రారంభించామని...

అలానే సదర్ ఈద్గా సరిహద్దుల్లో ఆక్రమణలకు అవకాశం లేకుండా ప్రహారీగోడ నిర్మాణం, నమాజ్‌కు అనువుగా మట్టితో లెవెలింగ్ చేయాల్సి ఉందని తెలిపాకు. ఆ విషయంలో వినుకొండ మునిసిపాలిటీ ద్వారా పనులు చేయించాలని చీఫ్‌విప్‌ను కోరారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన చీఫ్‌విప్ జీవీ అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తామని భరోసా ఇచ్చారు.

# మానసిక లోపాల నివారణకు ఆల్బెండజోల్ 400ఎంజి

- ప్రిన్సిపల్ ఎంవి నాగభూషణం




**గుంటూరు మేజర్ న్యూస్ :**

విద్యార్థులలో రక్తహీనత, పోషకాహార లోపం, మానసిక ఎదుగుదల లోపాలను నివారించడానికి ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని హిందూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి నాగభూషణం తెలిపారు. మంగళవారం స్థానిక హిందూ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, మల్లికార్జున పేటలోని అర్బన్ హెల్త్ సెంటర్ వారు సంయుక్తంగా జాతీయ నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు హిందూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఎంవి నాగభూషణం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సీతారామయ్య, జె శివ జ్యోతి, ఫార్మసీ ప్రాక్టీస్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ ఎన్ హేమ కుమారి, అధ్యాపకులు, మల్లికార్జున పేట అర్బన్ హెల్త్ సెంటర్ ప్రతినిధి ఏఎన్ఎం జి కృష్ణవేణి, జి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# లాస్ ఏంజెలెస్లో జరిగిన కాన్ఫరెన్స్‌లో భారతదేశంలో స్ట్రోక్ సేవలపై పరిశోధన పత్రం

- ప్రతిష్టాత్మక పాల్ డడ్లీ వైట్ ఇంటర్నేషనల్ స్కాలర్ అవార్డ్ అందుకున్న డాక్టర్ పి.విజయ

**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐ ఎస్ ఎ) ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి. విజయ, ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు లాస్ ఏంజెలెస్లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్ (ఐ ఎస్ సి 2025) లో పాల్గొన్నారు. ఆహ్వానిత స్పీకర్, డాక్టర్ పి. విజయ "భారతదేశంలో స్ట్రోక్ సేవల పురోగతి, నాణ్యమైన చికిత్స, ఉత్తమ పద్ధతులు, కొత్త విధానాలు" అనే అంశంపై ప్రసంగించారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐ ఎస్ ఏ) అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఏఎస్ఏ) సంయుక్తంగా నిర్వ హించిన ఈ సింపోజియంలో, భారతదేశంలో ప్రామాణిక స్ట్రోక్ సంరక్షణ విధానాలు, అక్రెడి టేషన్ ప్రక్రియలు పక్షవాత పేషెంట్లకు ఎలా మెరుగైన ఫలితాలను సాధించగలవో ఆమె వివరించారు. డాక్టర్ విజయ అంతర్జాతీయ సహకారంతో ఆక్యూట్ (స్ట్రోక్ మేనేజ్ మెంట్ పై పంపిన ఒరిజినల్ పరిశోధనా పత్రానికి ఐఎస్ సి 2025లో అత్యధిక స్థాయి ర్యాంకు గుర్తింపు పొంది ప్రతిష్టాత్మక పాల్ డడ్లీ వైట్ ఇంటర్నేషనల్ స్కాలర్ అవార్డ్ ను అందుకుంది.






# దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పల్లెటూరు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్న రాజేష్ అన్నారు. ఆత్మకూరులోని మేడవరపు రామాంజనేయులు అనే దివ్యాంగుడికి మంగళవారం ట్రై సైకిల్ అందజేశారు. నెలకు సరిపడా సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జొన్న రాజేష్ మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలపల్లి శ్రీనివాసరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడవరపు రామాంజనేయులు కు ట్రై సైకిల్, నిత్యావసర సరుకులను అందజేసినట్లు చెప్పారు. చిల్లపల్లి శ్రీనివాసరావు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ ఆయనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సాయం అందించి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వాసా శ్రీనివాసరావు, చిట్టెం అవినాష్, సామల నాగేశ్వరరావు , పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు అవగాహన

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



ప్రస్తుత కాలంలో డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరిగిపోగా వాటితోపాటే సైబర్ మోసాలు కూడా అదేవిధంగా జరుగుతున్నాయని, సురక్షితమైన లావాదేవీలు నిర్వహించాలంటే నమ్మకమైన యాప్స్‌ను వినియోగించాలని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ ప్రజలకు సూచించారు. మంగళగిరి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో మంగళవారం కెఎల్ యు ఏఐ మరియు డీఎస్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా సైబర్ మోసా లకు గురికాకుండా ఎటువంటి నమ్మకమైన యాప్స్‌ను వినియోగించాలనే అంశంపై గ్రామస్తులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించినట్లు ఏఐ&డీఎస్ విభాగాది, పతి డాక్టర్ బి.తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1905 నెంబర్‌కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అధికారిక బ్యాంక్ యాప్‌లు, బీమ్ వంటి యుపీఐ యాప్ లు మాత్రమే డౌన్ లోడ్ చేసుకోవాలని, వాణిజ్య సముదాయాల్లో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్ వి.జోనితిన్, సమన్వయకర్త పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే నరేంద్ర



**పెదకాకాని,మేజర్ న్యూస్ :-**

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తన పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెదకాకాని గ్రామానికి చెందిన రామయ్యకు రూ.66,311, వెనిగండ్ల గ్రామానికి చెందిన బ్రహ్మయ్యకు రూ.26,500, నంబూరు గ్రామానికి చెందిన శ్రీరామలక్ష్మి రూ. 35,000, శ్రీనివాసరావుకు 31,228 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మురళీకృష్ణ, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఒకే ఒక్క ఇంజక్షన్ మీ ప్రాణాలను కాపాడుతుంది

**తెనాలి, మేజర్ న్యూస్**



గుండె నొప్పి వచ్చిన వారికి అందించే ఇంజెక్షన్ జిల్లా ప్రభుత్వం వైద్యశాలలో అందుబాటులో ఉందని జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ తెనాలి సౌభాగ్యవాణి తెలిపారు. ఈ ఒకే ఒక్క ఇంజక్షన్ మీ ప్రాణాలను కాపాడుతుందని చెప్పారు. తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లకు, ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు, ప్రజలకు ఎర్పాటు చేసిన టెనెక్టేప్లెస్ ఇంజక్షన్ గురించి ఏర్పాటు చేసిన స్టెమి అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 45వేల రూపాయలు విలువ చేసే ఈ ఇంజక్షన్ ను అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా కూడా అందిస్తున్నదని చెప్పారు. గుండె నొప్పి వచ్చిన గంట లోపు కనుక ఈ ఇంజక్షన్ ను తీసుకోగలిగితే ఇక దాదాపు 99 శాతం మీ ప్రాణాలను కాపాడుకున్నట్టే అన్నారు. ప్రత్యేకంగా ఏర్పడేసిన యాప్ ద్వారా వివరాలు నమోదు చేసి 45 వేల రూపాయల విలువ చేసే ఈ ఇంజక్షన్ ను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని, ఈ ఇంజక్షన్ చేసిన తర్వాత యాంజియోగ్రాం వుండే ప్రభుత్వ హబ్ వైద్యశాలలకు రిఫర్ చేసి, వైద్యసేవలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.సౌభాగ్య వాణి. ఈ ఇంజక్షన్ చేయించుకునే వారు తమ ఆధార్ కార్డుని కలిగి ఉండాలని చెప్పారు.

## రాజకీయాల్లో అతిపెద్ద భఫున్ అంబటి

**- జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

**గుంటూరు మేజర్ న్యూస్ :**



రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ఉన్నంతకాలం వైసీపీ అధికారంలోకి రాదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ప్రజారాజ్యం రూపాంతరం చెంది జనసేన అయిందంటూ మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై వ్యంగ్యంగా మాట్లాడిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై అయన మంగళవారం పార్టీ కార్యాలయంలో నిప్పులు చెరిగారు. 175 కి 175 సీట్లు వస్తాయాంటూ బీరాలు పోయిన వైసీపీని 11 సీట్లతో అదః పాతాళానికి తొక్కటంలో కీలకపాత్ర వహించిన పవన్ కళ్యాణ్ పేరు వింటేనే వైసీపీ నేతలకు కడుపుమండి పోతుందన్నారు. అసందర్భంగా జనసేనపై ఎవరు మాట్లాడినా సహించేది లేదన్నారు. రాజకీయాల్లో అంబటి పెద్ద భఫూన్ అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలిచ్చిన అధికారాన్ని గంట , అరగంట అంటూ ఎంజాయ్ చేసిన నీచాతి నీచ నాయకుడు అంటూ మండిపడ్డారు. అవినీతితో అంట కాగటమే కాకుండా శవాలపై సైతం పేలాలు ఏరుకున్న ప్రజా కంతకుడు అంబటి అంటూ ధ్వజమెత్తారు. ఊసరవెల్లి ముదిరి అంబటి అయిందంటూ ఏద్దేవా చేశారు. రాంబాబు చరిత్ర గురించి మాట్లాడాలి అంటే మాకే సిగ్గుగా ఉందన్నారు. మెగా ఫ్యామిలీపై విషం కక్కటం అంబటికి కొత్తేమీ కాదని, ఆనాడు రాజశేఖర్ మెప్పుకోసం ఈనాడు జగన్ ప్రాపకం కోసం అంబటి బానిసలా మారాడని విమర్శించారు. . చిరంజీవి పేరు చెబితే పులకరించని తెలుగువాని హృదయం ఉండదన్నారు. వైసీపీ నేతల పేర్లు చెవిన పడితేనే ప్రజలు చీత్కరించుకుంటున్నారన్నారు. మెగాఫ్యామిలీ గురించి మాట్లాడేటప్పుడు నాలుకను అదుపులో పెట్టుకోవాలని లేనిపక్షంలో పళ్ళు , ఒళ్ళు గుల్లవుతాయని ఆళ్ళ హరి వైసీపీ నేతల్ని హెచ్చరించారు.

## చట్టాలు ఉన్నాయి.. ధైర్యంగా జీవించండి

### మహిళా సంక్షేమ చట్టాల పై అవగాహన సదస్సు

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**



మహిళలకు రక్షణ చట్టాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకొని ధైర్యంగా సమాజంలో గౌరవంగా జీవించాలని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం. పట్టణంలోని 16వ వార్డు చెంచు కాలనీ లో మహిళలకు మహిళా హక్కుల సంక్షేమం అభివృద్ధి పై అవగాహన సదస్సు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి డిపిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు.డి బి ఆర్ సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ హేమలత, రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప సచివాలయం మహిళా పోలీస్ నందిని లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్కరు డ్వాక్రా గ్రూపులో చేరాలని, కుటుంబానికి మహిళలే ఆధారమని, ఆర్థిక వనరులు మెరుగుపరచుకుంటూ కుటుంబానికి చేయూతగా నిలవాలన్నారు. స్త్రీకి అక్రమ రవాణా, గృహహింస, పని ప్రదేశంలో మహిళలకు జరిగే ఇబ్బందుల గురించి ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. మొట్టమొదటి నుంచి వారికి విద్యాబుద్ధులు నేర్పించే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారి అభివృద్ధికి తల్లిదండ్రులు ప్రధాన భూమిక పోషించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి 3

## హెల్మెట్ లేకుంటే పట్టణంలోకి నో ఎంట్రీ

### - పట్టణ సీఐ డి వినోద్ కుమార్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించకుంటే ద్విచక్ర వాహనదారులను పట్టణంలోకి అనుమతించబోమని పట్టణ సిఐ డి.వినోద్ కుమార్ అన్నారు. మంగళగిరి పట్టణంలోని ఆల్ఫా హెూటల్ వద్ద మంగళవారం సాయంత్రం ఆయన తన సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు పాటించని పలువురు ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ....అనేక మంది వాహన చోదకుల వద్ద హెల్మెట్ ఉన్నప్పటికీ ధరించకుండానే తమ ద్విచక్ర వాహనాలపై నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తున్నారని, హెల్మెట్ ఉన్నప్పటికీ ధరించటానికి ఎందుకు భారం అని ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ఇటీవల ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో వాహన చోదకులు అవగాహనతో మెలగాలన్నారు. ద్విచక్ర వాహనదారులు స్థానికులైనా, స్థానికేతరులైనా హెల్మెట్ వాడకాన్ని విధిగా అలవాటు చేసుకోవాలన్నారు. ఇక కార్లలో వెళ్లే వారు సీట్ బెల్ట్ ను ధరించాలన్నారు. వాహనదారులు తమపై కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారనే వాస్తవాన్ని మరువకూడదన్నారు. హెల్మెట్ లేకుండా రాకపోకలు సాగించినా,త్రిబుల్ రైడింగ్ చేసినా, వాహనాలకు సైలెన్సర్లు తీసేసి నడిపి ప్రజలకు ఆటంకం కలిగించినా కఠిన చర్యలు తప్పవని సీఐ వినోద్ కుమార్ హెచ్చరించారు.

## హైదరాబాద్ వాసి నరేశ్ ఆత్మ హత్య

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**



హైదరాబాద్ కుత్బుల్లాపూర్ కి చెందిన యారారం నరేశ్ (36) అనే వ్యక్తి అరండల్ పేట పోలీస్ స్టేషన్ లిమిట్స్ లోని శారదా కాలనీ 7 వ లైను లో గల పెద్ది బోయిన సాంబశివ రావు అనే వ్యాపారికి చెందిన టెంట్ హౌస్ గోడౌన్ లో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. శారదా కాలనీ వీఆర్ ఓ నన్నం వంశీ ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆరండల్ పేట సీఐ విలేకరులతో తెలిపారు. మృతుడి తండ్రి పేరు శేషచారి అని తెలిసిందన్నారు. పెద్ది బోయిన సాంబశివ రావు టెంట్ హౌస్ లోనే పని చేస్తూ ఆయన గోదాములోనే నివాసం ఉంటున్నట్లుగా విచారణలో తెలిందన్నారు. మంగళవారం నాడు ఉదయాన్నే గోదామును తెరువగా ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఉన్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. హైదరాబాద్ లో ఉన్న వారి బంధువులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.


KIMS CUDDLES®
MOTHER & CHILD CENTRE
KIMS SIKHARA HOSPITALS
Namaste Guntur!
Bringing Affordable Advanced and Accessible Healthcare to our Guntur. Opening today.
Inauguration by
Shri Nara Chandrababu Naidu Garu
Hon'ble Chief Minister of Andhra Pradesh
Shri Konidela Pawan Kalyan Garu
Hon'ble Deputy Chief Minister, Panchayati Raj, Rural Development & Rural Water Supply Environment, Forest, Science & Technology
Shri Nara Lokesh Garu
Hon'ble Human Resources Development, IT Electronics & Communication, RTG Minister
Shri Satya Kumar Yadav Garu
Hon'ble Minister of Health, Family Welfare and Medical Education of Andhra Pradesh
Shri Pemmasani Chandrasekhar Garu
Hon'ble Minister of State for Communications of India & Guntur M.P
Shri Kinjarapu Ram Mohan Naidu Garu
Minister of Civil Aviation of India
Shri Lavu Sri Krishna Devarayalu Garu
Hon'ble Member of the Lok Sabha, Narasaraopet M.P
Shri Kinjarapu Atchannaidu Garu
Minister of Agriculture of Andhra Pradesh
Shri Nadendla Manohar Garu
Hon'ble Minister of Civil Supplies, Food & Consumer Affairs
Shri Anagani Satya Prasad Garu
Hon'ble Minister for Revenue, Registration and Stamps
Shri Payyavula Keshav Garu
Hon'ble Minister of Finance
Shri Anam Ramanarayana Reddy Garu
Hon'ble Minister of Endowments
Dr Ponguru Narayana Garu
Hon'ble Minister of Municipal Administration & Urban Development
Shri Kandula Lakshmi Durgesh Prasad Garu
Minister for Tourism and Culture Government of Andhra Pradesh
Shri Mohammed Naseer Ahmed Garu
Guntur East MLA
Sri Gottipati Ravi Kumar Garu
Hon'ble Minister of Energy of Andhra Pradesh
Sri Nimmala Rama Naidu Garu
Minister of Water Resources of Andhra Pradesh
Board of Directors
Dr. B. Bhaskar Rao
Chairman & Managing Director
KIMS Group of Hospitals
Dr. B. Abhinay
Chief Executive Officer
KIMS Group of Hospitals
Adwik Bollineni
Director on Board
KIMS Group of Hospitals
D. Anitha
Director (Director Operations)
KIMS Group of Hospitals
Executive of Directors
Dr. Lakshmana Rao
Executive Director
KIMS SIKHARA Hospitals
Dr. Kolli Jaya Kishan
Executive Director
KIMS SIKHARA Hospitals
Dr. Vishnu Prasad Ravella
Executive Director
KIMS SIKHARA Hospitals
Dr. Sudheer Kumar Vadlamudi
Executive Director
KIMS SIKHARA Hospitals
Dr. Rajasekar Malempati
Executive Director
KIMS SIKHARA Hospitals
Sri. K. China Subba Rao
Executive Director
KIMS SIKHARA Hospitals
Sri. D. Krishna Prasad
Executive Director
KIMS SIKHARA Hospitals
Dr. C. Ashok
Executive Director
KIMS SIKHARA Hospitals
Date: 12th February, 2025 | Time: 11am Venue: Mangalagiri Road, Mangaldas Nagar, Guntur.
• 200-Bed Facility • 25+ Specialities • 70+ Doctors
Our Network Hospitals:
Telangana: • Secunderabad • Kondapur • Begumpet • Gachibowli | Andhra Pradesh: • Nellore • Vizag (2 Units) • Rajahmundry • Ongole • Srikakulam • Anantapur • Kurnool • Guntur | Maharashtra: • Nagpur • Nashik • Thane | Kerala: • Kannur • Kollam | Karnataka: Bengaluru (2 Units)
For appointments: 7699 699 499